Vivo Bio Tech Ltd.
Your Drug Discovery Partner

Date: 01/11/2018

Deputy Manager
Dept. of Corporate Services,
BSE Limited
P J Towers, Dalal Street,
Fort, MUMBAI – 400001

Dear Sir/Madam,

Sub: Disclosure under Regulation 30 of SEBI (LODR) Regulations, 2015- Advertisement in Newspaper
Ref: Script Code# 511509

With reference to subject cited above we are herewith enclosing the copies of advertisement issued in newspapers on 01st November, 2018 in "**Financial Express**" in English Language and in " **Nava Telangana**" in Telugu Language, regarding notice of Board Meeting for considering Un-audited financial results for the quarter and half year ended 30th September, 2018

This is for your record and reference.

Thanking you,
Yours truly,
For Vivo Bio Tech Limited

M Kalyan Ram
Whole Time Director
DIN: 02012580

సెన్సెక్స్ ▲550 34,442	నిఫ్టీ ▲188 10,387	డాలరుకు రూపాయి విలువ 73.68	బంగారం(10.గ్రా) రూ. 31,771	వెండి (కేజీ) రూ. 39,292	కోడిగుడ్లు





కోడిగుడ్లు			
హైదరాబాద్	330	విజయవాడ	376
ఒక్కగుడ్డుకు	3.90	చెన్నై	360
వరంగల్	322	ముంబయి	383

నాలుగు నెలల కనిష్టానికి 'మౌలికం'



న్యూఢిల్లీ: మౌలికంలోని ఎనిమిది కీలక రంగాలు వృద్ధి నాలుగు నెలల కనిష్టానికని చేరుకుంది. ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌లో ఈ రంగాల ఉత్పత్తి 4.3 శాతానికి పడిపోయి.. నాలుగు మాసాల కనిష్టానికి దిగజారింది. ముఖ్యంగా చమురు, సహజ వాయువు ఉత్పత్తిలో తగ్గుదల చోటు చేసుకుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ బుధవారం వెల్లడించింది. 2018 ఇదే సెప్టెంబర్‌లో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ప్రొడక్ట్స్, ఎరువులు, స్టీల్, సిమెంట్, విద్యుత్ రంగాలు 4.7 శాతం వృద్ధిని సాధించాయి. క్రితం మేలో ఈ రంగాలు 4.1 శాతం పెరుగుదలతో సరిపెట్టుకున్నాయి. గత సెప్టెంబర్‌లో ముడి చమురు, సహజ వాయువుల ఉత్పత్తి వరుసగా 4.2 శాతం, 1.8 శాతానికి పడిపోయాయి. ఎరువులు, సిమెంట్, విద్యుత్ రంగాల ఉత్పత్తిలో వరుసగా 2.5 శాతం, 11.8 శాతం, 8.2 శాతం చొప్పున పెరుగుదల నమోదయ్యింది.

వడ్డీ రేట్లు పెంచిన పీఎన్‌బీ

న్యూఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంకు రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తన బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు (ఎంసీఎల్‌ఆర్)ను 5 బేసిస్ పాయింట్లు పెంచినట్లు ప్రకటించింది. అన్ని రకాల రుణాలపై పెంచిన వడ్డీ రేట్లు గురువారం (నవంబర్ 1) నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. దీంతో ఏడాది కాలపరిమితి రుణాలపై వసూలు చేసే వడ్డీరేటు 8.50 శాతానికి చేరింది. మూడేళ్ల కాల పరిధి రుణాలపై వసూలు చేసే వడ్డీరేటు 8.7శాతంగానూ, ఆరునెలల వ్యవధి రుణాలపై వడ్డీ రేటు 8.45శాతంగానూ, మూడు నెలల కాలానికి 8.25శాతంగా ఉండనుంది.

బీడీఎల్‌లో విజిలెన్స్ వారోత్సవాలు

హైదరాబాద్: ప్రభుత్వ రంగ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) భానూర్ యూనిట్‌లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో ఫ్యాక్లీ(ఎఫ్ఏసీటీఎల్‌వై) వ్యవస్థాపకులు రాకేశ్ కుమార్ దుబ్బుడు ఆతిథ్య ప్రసంగం చేశారు. అవినీతిని అంతమొందించేందుకు క్రియాశీలక విజిలెన్స్ అవసరమని రాకేశ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, బీడీఎల్ ముజీబ్ పాషా షేక్, బీడీఎల్ భానూర్ యూనిట్ హెడ్ శివానంద్ ఎస్ ఖానాపేట్, ఇతర సీనియర్ అధికారులు ఎస్ నారాయణన్, పి రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పోస్టర్ రూపకల్పన, వ్యాస రచనలాంటి పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు అందించారు. బీడీఎల్ భానూర్ యూనిట్ సిబ్బందికి నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు.

తోక ముడిచిన సర్కారు..!

- ఆర్‌బీఐ అనూహ్య ఐక్యత నేపథ్యంలో 'రాజీ'
- స్వయంప్రతిపత్తిని గౌరవిస్తామని వెల్లడి
- తీవ్ర విమర్శల నేపథ్యంలో వెనుకడుగు..
- తాత్కాలికంగా సద్దుమణిగిన వివాదం

(ఫైల్)

న్యూఢిల్లీ: భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) పని తీరులో జోక్యం చేసుకోని.. దానిని తమ ఇంటి సంస్థగా మార్చుకోవాలని మోడీ సర్కారు వేసిన ఎత్తులకు ఆదిలోనే తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. ఆర్‌బీఐ సాంతంత్ర్యం విషయంలో సర్కారు జోక్యం అంతకంతకు పెరిగిపోతుండడంతో ఇటీవల ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ విరాల్ ఆచార్య బాహాటంగానే తన వైఖరిని వెల్లడిస్తూ.. సర్కారును హెచ్చరించే ప్రయత్నం చేసిన సంగతి తెలిసిందే. దీనికి తోడు ఆర్‌బీఐ గవర్నర్‌తో సహా నలుగురు డిప్యూటీ గవర్నర్‌లు ఒక్కతాటిపైకి వచ్చి సర్కారుకు పరోక్షంగా తన నిరసనను వెల్లడించే ప్రయత్నం చేశారు. వీరికి మద్దతుగా ఆర్‌బీఐ ఉద్యోగ సంఘాలు కూడా సర్కారు తీరుపై మండిపడడంతో మోడీ సర్కారుకు గొంతులో వెలక్కాయ పడ్డంత పనైంది. దీనిని ఆసరగా చేసుకొని ప్రతిపక్షాలు కూడా విమర్శల దాటిని పెంచడంతో బుధవారం సర్కారు నష్ట నివారణ చర్యలకు దిగింది. తమకు ఆర్‌బీఐకి మధ్య విభేధాలు లేవని మభ్యపెట్టే ప్రయత్నం చేసింది. దీనికి తోడు ఆర్‌బీఐ స్వతంత్రతను గౌరవిస్తామని ప్రకటించింది. దీంతో ప్రస్తుతానికి వివాదం కాస్త సద్దుమణిగినట్టుగా కనిపిస్తోంది.

కాక రేపిన సర్కారు ధోరణి..

ఆర్‌బీఐ చట్టం దేశంలోని పెద్ద బ్యాంక్‌ను ఒక స్వతంత్ర సంస్థగా వెల్లడిస్తూ ప్రత్యేక మార్గదర్శకాలను, విశేషాధికారాలను జారీ చేసింది. అయితే ఇటీవల కొంత కాలంలో సర్కారు వీటిని పక్కనబెడుతూ ఆర్‌బీఐ ప్రాధాన్యతలను తగ్గించేలా వ్యవహరిస్తూ వచ్చింది. దీనికి తోడు పెద్ద బ్యాంక్‌ను పూర్తిగా తమ చెప్పుచేతల్లో ఉంచుకొనేందుకు గాను చట్టంలోని సెక్షన్ 7 సర్కారుకు కల్పించిన విశేషాధికారాన్ని తెర పైకి తెచ్చింది. దీని ప్రకారం ప్రభుత్వ ఆదేశాలను ఆర్‌బీఐ తప్పని సరిగా పాటింపచేయాలన్న ఆలోచనను సర్కారు చేసింది. ప్రజా ప్రయోజనం ద ష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవాలని యోచించింది. దీంతో కేంద్రం వైఖరిపై ఆర్‌బీఐ గవర్నర్ నుంచి మొదలుకొని కింది స్థాయిలో బ్యాంక్ ఉద్యోగల వరకు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. ఇదే సమయంలో కేంద్రం తమ పని తమను చేసుకోనివ్వడం లేదని ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ విరాల్ ఆచార్య చేసిన విమర్శలు దుమారం లేపాయి. ఈ పరిణామాలపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న ఆర్‌బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకొన్నట్టుగా సమాచారం.

'ఆర్‌బీఐ' చట్టాన్ని గౌరవిస్తాం..

తీవ్ర విమర్శల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం దిద్దుబాటు చర్యలకు దిగింది. ఆర్‌బీఐతో వివాదం లేదనేలా ప్రకటనను జారీ చేసింది. ఆర్‌బీఐ స్వయంప్రతిపత్తిని గౌరవిస్తున్నట్లు ప్రకటించింది. ఎప్పటికప్పుడు ఆర్‌బీఐ, కేంద్రం మధ్య విస్తత సంప్రదింపులు జరుగుతాయని పేర్కొంది. చట్టానికి లోబడి కేంద్ర బ్యాంకుకు స్వతంత్రత ఉండటం చాలా ముఖ్యమని ఆర్థిక శాఖ తెలిపింది. పాలన అవసరాల పరంగా కూడా ఇది ఆమోదయోగ్యమేనని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వాలు దీన్ని గౌరవిస్తూ వస్తున్నాయని, ఆర్‌బీఐ అయినా, కేంద్ర ప్రభుతం అయినా దేశ ఆర్థిక వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా, ప్రజా ప్రయోజనాల కోసం మార్గదర్శకత్వంలోనే పనిచేస్తాయని తెలిపింది. కాగా ఇందుకోసం కేంద్రం, ఆర్‌బీఐ మధ్య పలు అంశాలపై ఎప్పటికప్పుడు విస్తత సంప్రదింపులు అవసరం ఉంటుందని పేర్కొంది. ఈ విషయాలను ప్రభుత్వం ఎప్పుడూ బహిర్గతం చేయలేదని, తుది నిర్ణయాలు మాత్రమే తెలియజేస్తుందని పేర్కొంది. ఈ సాంప్రదాయాన్ని ఇక ముందు కూడా కొనసాగిస్తామని మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో తెలిపింది. రిజర్వు బ్యాంకు వ్యవహారాలపై ప్రతీసారి కేంద్రం కల్పించుకోవడంపై విరాల్ ఆచార్య విమర్శలు చేయడంతో మంత్రి అరుణ్ జైట్లీ కూడా అదే తరహాలో మగళవారం ఆర్‌బీఐపై విరుచుకు పడిన విషయం తెలిసిందే.

ఉర్జిత్ రాజీనామా నిర్ణయం వెనక్కి..!

రిజర్వు బ్యాంకు వ్యవహారాల్లో కేంద్రం మితిమీరిన జోక్యం నేపథ్యంలో ఆర్‌బీఐ అధినేత ఉర్జిత్ పటేల్ తొలత రాజీనామా యోచన చేశారు. ఆర్‌బీఐ చట్టంలోని సెక్షన్ 7ను ఆసరా చేసుకుని రిజర్వు బ్యాంకు కార్యకలాపాల్లో కేంద్రం మరింత జోక్యం చేసుకోనుందన్న వార్తలు వచ్చాయి. దీనికి తోడు ముఖ్యంగా ఆర్‌బిఐ విధానల వల్లే బ్యాంకుల మొండి బాకీలు 150 బిలియన్ డాలర్లకు చేరాయని మంత్రి జైట్లీ కేంద్ర బ్యాంకుపై విమర్శలు చేయడంతో వివాదం మరింత ముదిరింది. ఈ విభేదాల దష్ట్యా తన పదవికి రాజీనామా చేయాలని ఉర్జిత్ ఒక నిర్ణయానికి వచ్చినట్టుగా సమాచారం. ఉర్జిత్ రాజీనామా వార్తల నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో ఇంట్రా ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 73.99కి పడిపోయింది. ఇది అక్టోబర్ 15 నాటి కనిష్ట స్థాయి. తుదకు డాలర్‌తో రూపాయి విలువ 28 పైసలు కోల్పోయి 73.96 వద్ద ముగిసింది. అయితే ప్రభుత్వం రాజీ ధోరణిని ప్రదర్శించడంతో ఉర్జిత్ కాస్త మెత్తబడ్డట్టుగా సమాచారం. ఇందులో భాగంగానే ఆయన తన కార్యాచరణలో భాగంగా ప్రస్తుత పరిణామాల మధ్య వచ్చే శుక్రవారం ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్లతో కలిసి ఉర్జిత్ ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులతో భేటీ కానున్నారని సమాచారం.

రివ్వున ఎగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి: కేంద్ర ప్రభుత్వం–ఆర్‌బిఐ మధ్య ముదురుతున్న వివాదానికి తెర దించుతూ ప్రభుత్వం ప్రకటన చేయడం మార్కెట్లకు బుధవారం కొత్త ఉత్తేజాన్ని ఇచ్చాయి. రిజర్వు బ్యాంకు స్వయంప్రత్తిలో తాము కల్పించుకోబోమని కేంద్ర ఆర్థిక శాఖ చేసిన ప్రకటన బుధవారం మార్కెట్లకు ఉత్సాహానిచ్చాయి. ముఖ్యంగా ఐటీ, కన్జూమర్ డ్యూరెబుల్స్ సూచీల కొనుగోళ్ల మద్దతుతో దూకుడును ప్రదర్శించాయి. బీఎస్‌ఈ సూచీ సెన్సెక్స్ 550.92 పాయింట్లు లేదా 1.63 శాతం రాణించి 34,442.05కు చేరింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 188.40 పాయింట్లు లేదా 1.85 శాతం పెరిగి 10,387 వద్ద ముగిసింది. బీఎస్ఈలో రంగాల వారిగా ఐటీ 3.53 శాతం, టెక్ 3.18 శాతం, కన్సూమర్ డ్యూరెబుల్స్ 2.32 శాతం చొప్పున లాభపడి మార్కెట్లకు ప్రధాన మద్దతునిచ్చాయి. పీఎస్‌యూ, ఎఫ్ఎంజీసీ, ఆటో, మౌలిక వసతులు, బ్యాంకింగ్, గ్యాస్, క్యాపిటల్ గూడ్స్ సూచీలు 1 శాతం నుంచి 2 శాతం వరకు పెరిగాయి.

సులభతర వ్యాపారంలో భారత్‌కు 77వ ర్యాంక్

న్యూఢిల్లీ: సులభతర వ్యాపార నిర్వహణ(ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) జాబితాలో భారత్ స్థానం మెరుగుపడింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు సంబంధించి ఈ ఏడాది ప్రపంచ బ్యాంక్ విడుదల చేసిన జాబితాలో భారత్ 77వ ర్యాంక్ సొంతం చేసుకుంది. గతేడాదితో పోల్చితే భారత్‌తీ ఏడాది 23 స్థానాలు ఎగబాకింది. గతేడాది కూడా భారత్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో 100వ స్థానాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. గత నాలుగేళ్లుగా వాణిజ్య రంగంలో అమలవుతున్న సంస్కరణల ఫలితంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భారత్ తన స్థానాన్ని మెరుగుపరుచుకుందని ప్రపంచ బ్యాంక్ తెలిపింది. ఈ ర్యాకింగ్స్‌కు ప్రపంచ బ్యాంక్ 10 అంశాలను పరిగణలోకి తీసుకుంటుండగా.. వాటిలో 6 అంశాల్లో భారత్ వ ద్ధి కనబరిచింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలను ఇబ్బంది పెట్టైనా సరే సంస్కరణల పర్వాన్ని ముందుకు తీసుకుపోతోంది. దీనికి గుర్తింపుగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భారత స్థానం మెరుగుపడుతూ వస్తోంది.

మహిళలకు డబ్బు పంచిన టిఆర్ఎస్ నేత అరెస్టు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

స్టేషన్ ఘన్‌పూర్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాజయ్య ప్రచార సభలో మహిళలకు డబ్బు పంచిన ఆ పార్టీ నాయకుడ్ని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఎన్నికల నియమావళి 171బి కింద కేసు నమోదు చేశారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తాటికొండ రాజయ్య ఘన్‌పూర్‌లో నిర్వహించిన ప్రచారసభలో పాల్గొన్న మహిళలకు స్థానిక మదీన మటన్ దుకాణంలో టిఆర్ఎస్ నాయకుడు డబ్బులు పంచిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోను మీడియా ప్రతినిధులు సిఇవో రజత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన రజత్ కుమార్, విచారణ జరిపి కేసు నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశించారు.

ఏపీ పోలీసులు డబ్బులు పంచలేదు

- ఈసీకి తెలంగాణ డీజీపీ నివేదిక

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

టీఆర్ఎస్ పార్టీ ఆరోపించినట్లుగా ఏపీ పోలీసులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ ధర్మపురిలో డబ్బులు పంచుతున్నట్టు తమ విచారణలో వెల్లడి కాలేదని డీజీపీ మహేందర్ రెడ్డి చెప్పారు. అయితే జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో వారు సర్వే చేసినట్లు సమాచారం ఉందని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు టీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపిన డీజీపీ బుధవారం ఆ నివేదికను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రజత్ కుమార్‌కు అందజేశారు. ధర్మపురి పట్టణంలో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నారని స్థానిక టీఆర్ఎస్ నేత శ్రీకాంత్ రెడ్డి పోలీసులకు సమాచారం అందించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు డీజీపీ వివరించారు. వారు ఏపీ ఇంటెలిజెన్స్ పోలీసులు యు.నారాయణ రెడ్డి, బి.వెంకటేశ్వరరావు, బి.మధుకర్ బాబుగా గుర్తించామన్నారు. ఎన్నికల సర్వే కోసం అక్కడికి వచ్చినట్లు చెప్పారని నివేదికలో డీజీపీ నివేదికలో పేర్కొన్నారు. ఏపీ ఇంటెలిజెన్స్ పోలీసుల నుంచి నగదు స్వాధీనం చేసుకోలేదని, ఆ సమయంలో వారివద్ద డబ్బు లేదని, కేవలం సెల్ ఫోన్లను మాత్రమే స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

నాలుగు స్థానాల్లో స్వతంత్రంగా పోటీ : న్యూడెమోక్రసీ

హైదరాబాద్: రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో నాలుగు అసెంబ్లీ స్థానాల్లో స్వతం తంగా పోటీ చేస్తున్నామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రకటించింది. ఈ మేరకు న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె గోవర్ధన్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇల్లందు నుంచి యదల్లపల్లి సత్యం, పినపాక నుంచి వీరబాబు, ములుగు నుంచి పూనెం మురళీకృష్ణ, మహబూబాబాద్ నుంచి బిన్నమ్మ తమ పార్టీ తరపున స్వతంత్రంగా పోటీ చేస్తారని తెలిపారు.

ఆంధ్రా సెటిలర్లను బెదిరించొద్దు

కేసీఆర్, కేటీఆర్‌లకు కంచ ఐలయ్య హితవు

- వారికి అండగా ఉంటామని హామీ
- చంద్రబాబుపై బూతు పురాణం సరికాదు
- ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ వసూళ్లు దండుకుందని వ్యాఖ్య
- కేటీఆర్, కవితలకు శ్రీ చైతన్య, నారాయణ సంస్థల్లో వాటాలున్నాయి

మాట్లాడుతున్న కంచ ఐలయ్య

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు, మంత్రి కేటీఆర్ తెలంగాణలోని ఆంధ్రా సెటిలర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ మాస్ ఫోరం) రాష్ట్ర చైర్మెన్ ప్రొఫెసర్ కంచ ఐలయ్య అన్నారు. ఇలాంటి చర్యలు మానుకోవాలని వారికి హితవు పలికారు. హైదరాబాద్‌తోపాటు యావత్ తెలంగాణలోని ఆంధ్రా సెటిలర్లకు తాము అండగా ఉంటామని, రక్షణ కల్పిస్తామని హామీనిచ్చారు.

బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీ మాస్ రాష్ట్ర కన్వీనర్ జాన్‌వెస్లీ, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆర్.శ్రీరాం నాయక్, పి.ఆశయ్య, హిమబిందులతో కలిసి ఐలయ్య మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఈ ప్రాంతంలోని ఆంధ్రా సెటిలర్లను బెదిరించి, భయపెట్టి వసూళ్లు దండుకున్నారని ఆరోపించారు. శ్రీ చైతన్య, నారాయణ తదితర విద్యా సంస్థల నుంచి కూడా వారు డబ్బులు వసూలు చేశారని చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత వారితో రాజీ కుదుర్చుకున్నారని తెలిపారు. ఆంధ్రా వారికి చెందిన వివిధ కార్పొరేట్, ప్రయివేటు సంస్థలు, పరిశ్రమల్లో కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు ఏకంగా వాటాలు పొందారని చెప్పారు. ముందస్తు ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు మరోసారి సెటిలర్లను భయపెట్టి ఓట్లు వేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

సెటిలర్లను భయపెడితే సహించబోమని ఈ సందర్భంగా ఐలయ్య టీఆర్ఎస్‌ను హెచ్చరించారు. ఉద్యమ సమయంలో సినిమా రంగంలోని ప్రముఖులు, పెద్దలందర్నీ టీఆర్ఎస్ నాయకులు బ్లాక్ మెయిల్ చేశారని అన్నారు. ఆ తర్వాత అదే సినిమా రంగానికి చెందిన వారి అక్రమ కట్టడాలను కూల్చేస్తామంటూ బుల్డోజర్లతో వెళ్లారని గుర్తు చేశారు. ఆ తర్వాత వారితో రాజీ కుదుర్చుకుని వదిలేశారని తెలిపారు. టీఆర్ఎస్ సర్కారు ఏర్పడ్డ తర్వాత ఏబీఎన్, టీవీ 9 చానళ్లను కేసీఆర్ మూసేయించిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో పొట్టకూటి కోసం శ్రీకాకుళం, నెల్లూరు నుంచి హైదరాబాద్ వలస వచ్చిన పేద కూలీలను సైతం టీఆర్ఎస్ నేతలు వదిలిపెట్టలేదని అన్నారు. వారందర్నీ ఇక్కడ నుంచి వెళ్లగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల నల్లగొండ సభలో కేసీఆర్ ఏపీ సీఎం చంద్రబాబును బూతులు తిట్టారని గుర్తుచేశారు. ఇదా తెలంగాణ సంస్క తి...? అని ప్రశ్నించారు. సీఎం స్థాయి వ్యక్తి మరో సీఎంపట్ల ఈ విధంగా వ్యవహరించటం సరైందేనా..? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇటీవల తెలంగాణలో సభలు నిర్వహించిన తర్వాత ఆయనకు కౌంటర్ ఇచ్చేందుకు మంత్రి కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారని తెలిపారు. ఆయన ఏ హోదాలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారో చెప్పాలని ప్రశ్నించారు. ఆయన టీఆర్ఎస్‌కు అధ్యక్షుడా? లేక ఉపాధ్యక్షుడా? లేక ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రా అని ప్రశ్నించారు. ఆయన తన స్థాయికి మించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కేసీఆర్, కేటీఆర్ తమ భాషను మార్చుకోవాలని హితవు పలికారు. లేకపోతే తెలంగాణ సమాజం క్షమించబోదని హెచ్చరించారు. వెస్లీ మాట్లాడుతూ.. ఢిల్లీ యూనివర్సిటీలో ఐలయ్య పుస్తకాలను నిషేధించటం శోచనీయమన్నారు. ఆశయ్య మాట్లాడుతూ ఇటీవల జుక్కల్ టీఆర్ఎస్ అభ్యర్థి హన్మంతు షిండే.. రజకులను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఈ అంశంపై ఇప్పటి వరకూ కేసీఆర్ నోరు మెదపటం లేదని విమర్శించారు. శ్రీరాం నాయక్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ టీఆర్ఎస్ అభ్యర్థి ఈ మధ్య లంబాడీలను ఉద్దేశించి పరుష పదజాలంతో దూషించారని.. ఆయన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

నేడు బీఎల్ఎఫ్ మూడో జాబితా విడుదల



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) మూడో జాబితా విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు మూడో జాబితా విడదల చేయనున్నట్టు బీఎల్ఎఫ్ చైర్మెన్ నల్లా సూర్యప్రకాశ్, కన్వీనర్ తమ్మినేని వీరభద్రం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రెండు జాబితాల ద్వారా 56 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ప్రకటించిన రెండు జాబితాల్లో సామాజిక న్యాయానికి, బహుజనులకు బీఎల్ఎఫ్ పెద్దపీట వేసింది. మాటల్లో చెప్పడమే కాకుండా ఆచరణలో చేసి చూపించింది. బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయించడంలో బీఎల్ఎఫ్ ముందున్నది.

VIE FOODS PRIVATE LIMITED
CIN: U15400TG2013PTC089247
10-5-391/10/7, ఫ్లాట్ నం-ఎఫ్2, స్వతిన్యా అపార్ట్‌మెంట్స్, మిథిలా నగర్, రోడ్-12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.

వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క ప్రకటన
విజి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌చేత ప్రవేశపెట్టబడిన కంపెనీ యొక్క ఆర్థిక నివేదిక యొక్క వాలంటరీ రివిజన్ కొరకు, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 131(1) క్రింద దరఖాస్తుచేసుకొన్నారు.
(సిఐఎన్: యు15400టిజి2013పిటిసి089247) తేదీ:09 అక్టోబర్, 2018 నాటి దీని ఆదేశాల ఆధారంగా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారిచే సదరు పిటీషన్ 21 ఫిబ్రవరి, 2018న అనుమతించబడినది. ఆర్థిక సం॥2016-17 కొరకు కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాల తయారీ సమయంలో దీనిచే చేయబడిన తప్పులను సరిచేసుకొనుటకు కంపెనీ చేత ఆర్థిక నివేదిక యొక్క అధునీకరణ కొరకు దరఖాస్తును సిద్ధంచేసింది. ఏదైతే, 29.09.2017న నిర్వహించబడిన కంపెనీ యొక్క వార్షిక సర్వసభ్య సమావేశంలో కంపెనీ యొక్క వాటాదారులచే ఆమోదించబడినది.
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ యొక్క ఆదేశాలను అనుసరించి, తేదీ: 09 అక్టోబర్, 2018నాటి దీని ఆదేశాల ఆధారంగా, నోటీసులో ఇవ్వబడినట్లు వ్యాపారం యొక్క ఏదేని ఇతర ఐటెం లావాదేవీలు మరియు అధునీకరించిన ఆర్థిక నివేదిక ఆమోదంకు 26 నవంబర్, 2018న కంపెనీ యొక్క సభ్యుల సమావేశం సమాచారం ఇవ్వబడినది.
అనుమతించిన విధానంలో వారి రిజిస్టర్డు చిరునామాలకు సభ్యులందరికీ వార్షిక సమావేశపు ప్రకటన పంపించబడినది.
For VIE Foods Limited
సం/-
బ్రిజేష్ దాండీవాలా
డైరెక్టర్
DIN: 01273763
హైదరాబాద్, ఇండియా
31.10.2018

VIVO BIO TECH LIMITED
CIN: L65993TG1987PLC007163
3వ అంతస్తు, ఇలియాస్ మహ్మద్ ఖాన్ ఎస్టేట్, 8-2-672/5 & 6, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ, ఇండియా
Ph. No.: 040-23313288, Website: www.vivobio.com
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదవబడు రెగ్యులేషన్ 29 అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా 30 సెప్టెంబర్, 2018తో ముగిసిన అర్థ వార్షికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు మరియు ఆమోదించుటకు సంబంధించి కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్ వద్ద మంగళవారం, 13 నవంబర్, 2018న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.
సదరు నోటీసు యొక్క కాపీ మరియు ఆర్థిక ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www. vivobio.com పై మరియు కంపెనీ యొక్క వాటాలు లిస్టుచేయబడు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com పై కూడా అందుబాటులో ఉంటాయి.
For Vivo Bio Tech Limited
సం/-
సిహెచ్ వరుణ్ కుమార్
కంపెనీ సెక్రటరీ
M.No. A31280
తేది: 31-10-2018
ప్రదేశం: హైదరాబాద్

GOWRA LEASING & FINANCE LIMITED
రిజిస్టర్డు ఆఫీస్: నం.501, 5వ అంతస్తు, నౌర టవర్, 1-8-384 & 385, ఎస్.పి.రోడ్, బేగంపేట్, సికింద్రాబాద్- 500003.
CIN : L65910TG1993PLC015349
30 సెప్టెంబర్, 2018తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	30.09.2018తో ముగిసిన ప్రస్తుత త్రైమాసికం (ఆడిట్‌చేయనివి)	31.09.2018తో ముగిసిన అర్థసంవత్సరం (ఆడిట్‌చేయనివి)	30.09.2017తో ముగిసిన ప్రస్తుత త్రైమాసికం (ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	36.31	62.03	31.68
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	22.9	32.16	18.96
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	22.9	32.16	18.96
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	16.82	23.61	11.64
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు సంఘటితంగా లాభం/(నష్టం)(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	16.82	23.61	11.64
6	ఈక్విటీ వాటా మూలధనం	300.03	300.03	300.03
7	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	939.74	939.74	896.07
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) బేసిక్ : డైల్యూటెడ్ :	0.56 0.56	0.79 0.79	0.39 0.39

గమనిక: SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీతో దాఖలు చేయబడిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా. త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్స్ (http://www.bseindia.com/corporates) పై అందుబాటులో ఉన్నాయి.
బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
for GOWRA LEASING & FINANCE LTD.,
సం/- (గౌర శ్రీనివాస్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00286986
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 31.10.2018

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
TATA
రిజిస్టర్డు ఆఫీస్: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదమ్ మార్గ్, లోయర్ పరేల్, ముంబయి 400013.
CIN No. U67190MH2008PLC187552.
బ్రాంచి ఆఫీస్: ఫ్లాట్ నం.3,4,5&6, రోడ్ నం.3, ఆలో ప్లాజా, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034,

ప్రకటన
ఏదైతే, క్రింది సంతకందారు టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: 08-మార్చి-2016 నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసున గల తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు. రుణగ్రహీతలు, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకొన్నారు మరియు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్, రంగారెడ్డి జిల్లా కోర్టు సర్ఫేసీ ఎం.పి నం.203/2017 ఆదేశం తేది: 18.02.2017 జారీచేసిన దృష్ట్యా, అధీకృత అధికారి, 18-మార్చి-2017న ఇందు వివరించిన ఆస్తిని భౌతికంగా స్వాధీనంచేసుకొన్నారు. రుణగ్రహీతలు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క బకాయిలను చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా అందరికి ప్రకటన ఇవ్వడమేమనగా, మెసర్స్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 9తో చదువగల రూల్ 8(5)లో పేర్కొన్న విధానాలలో ఏదేని ఒక విధానం అమలుచేస్తూ, సదరు సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుటకు ఇప్పుడు ముందుకుసాగుతుంది. మెసర్స్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, ఆస్తి అమ్మకం కొరకు 28-ఆగస్టు-2017 & 06-నవంబర్-2017 (వేలం తేదీలు)లలో రెండు వేలంలు నిర్వహించినారు, కాని అది విజయవంతం కాలేదు, మరియు ఏ ఒక్క బిడ్ అందలేదు. ఇప్పుడు మేము ఒక కొనుగోలుదారున్ని అందుబాటులోకి తెచ్చాము, ఎవరైతే ఆస్తి కొనుగోలుకు ఆసక్తిగా ఉన్నారు. కావున తెలియజేయునది ఏమనగా, ఒకవేళ పైన చెప్పిన రుణ ఖాతాల్లో ఈ ప్రకటన యొక్క ఈ ప్రచురణ తేది నుండి పదిహేను (15) రోజుల్లోగా పూర్తి బకాయి మొత్తాలు చెల్లించబడనిచో, అధీకృత అధికారి ఈ ప్రచురణ తేది నుండి 15వ రోజులు ముగిసిన రోజున లేదా తరువాత దిగువ చూపినట్లుగా ఆస్తి యొక్క ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకం కొరకు ముందుకుసాగుతారు.

రుణ ఖాతా నం.	సహ-బాధ్యులు(లు)/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం
9370121	శ్రీమతి భుక్యా సోని (రుణగ్రహీత) & శ్రీ భుక్యా యుగంధర్ శ్రీ భుక్యా రజనీకాంత్ (సహ-రుణగ్రహీత)	Rs.26,47,800/- as on 08-03-2016

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి వివరణ: 167చ.గ.ల విస్తీర్ణంతో దమ్మాయిగూడ (గ్రా.పం., హెచ్/ఓ. నాగారం గ్రామం, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వద్దగల ఎం.ఎల్.ఆర్.కాలనీ యొక్క సర్వే నం.455, 456, 457, 458, 459 & 460లోని ఆస్తి ప్లాట్ నం.100 యొక్క షెడ్యూలు., సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.99; తూర్పు: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.101, పడమర: ప్లాట్ నం.154.
తేది: 01.11.2018
ప్రదేశం: రంగారెడ్డి జిల్లా
సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

RELIANCE MUTUAL FUND *Wealth Sets You Free*

RELIANCE NIPPON LIFE ASSET MANAGEMENT LIMITED

(CIN - L65910MH1995PLC220793)
Registered Office: Reliance Centre, 7th Floor, South Wing, Off Western Express Highway, Santacruz (East), Mumbai - 400 055.
Tel No. +91 022 3303 1000 • Fax No. +91 022 3303 7662 • www.reliancemutual.com

NOTICE NO. 108

Unaudited Half Yearly Financial Results of the schemes of Reliance Mutual Fund

Unitholders of the schemes of Reliance Mutual Fund ("RMF") are requested to note that pursuant to Regulation 59 of SEBI (Mutual Funds) Regulations 1996, the unaudited half yearly financial results of the schemes of RMF for the period ended September 30, 2018, has been hosted on the website of RMF i.e www.reliancemutual.com.

For RELIANCE NIPPON LIFE ASSET MANAGEMENT LIMITED
(Asset Management Company for RELIANCE MUTUAL FUND)
Sd/-
Authorised Signatory

Mumbai
October 31, 2018

Make even idle money work! Invest in Mutual Funds

Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.

MUTUAL FUNDS Sahi Hai

WHITE ORGANIC AGRO LIMITED

(Formerly known as White Diamond Industries Limited)
Reg Off: 312A, Kailas Plaza, VallabhBaug Lane, Ghatkopar (East), Mumbai - 400 077; India
CIN : L01100MH1990PLC055860

Particulars	Extract of Standalone Audited Financial Results for the Quarter and half year ended September 30, 2018 (Rs. In Lacs except EPS)			Extract of Consolidated Audited Financial Results for the Quarter and half year ended September 30, 2018 (Rs. In Lacs except EPS)		
	Current Quarter ended September 30, 2018 (Unaudited)	Year to date figures for September 30, 2018 (Unaudited)	Previous Year corresponding Quarter Ended September 30, 2017 (Unaudited)	Current Quarter ended September 30, 2018 (Unaudited)	Year to date figures for September 30, 2018 (Unaudited)	Previous Year corresponding Quarter Ended September 30, 2017 (Unaudited)
Total income from operations (net)	4573.67	7365.12	973.74	8143.67	15619.11	3475.86
Net Profit / (Loss) from ordinary activities after tax	302.16	487.3	80.69	501.08	966.80	200.87
Net Profit / (Loss) for the period after tax (after Extraordinary items)	302.16	487.3	80.69	501.08	966.80	200.87
Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period(after tax) and Other Comprehensive Income (after tax)] *	302.16	487.3	80.69	501.08	966.80	200.87
Equity Share Capital	1750.00	1750.00	1250.00	1750.00	1750.00	1250.00
Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)	-	-	-	-	-	-
Earnings Per Share (before extraordinary items) (of Rs. 10/- each)						
Basic:	1.73	1.06	0.65	2.86	5.52	1.61
Diluted:	1.73	1.06	0.65	2.86	5.52	1.61
Earnings Per Share (after extraordinary items) (of Rs. 10/- each)						
Basic:	1.73	1.06	0.65	2.86	5.52	1.61
Diluted:	1.73	1.06	0.65	2.86	5.52	1.61

Note : The above is an extract of the detailed format of Quarterly/Annual Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Annual Financial Results are available on the Stock Exchange websites. - www.bseindia.com & on the website of the Comapny: http://whiteorganicagro.com/investor_relations.html

By and on behalf of the Board of Directors
For White Organic Agro Limited
Sd/-
Darshak Rupani
Managing Director
DIN: 03121939

30-Oct-18

TATA MUTUAL FUND

NOTICE CUM ADDENDUM

Notice cum addendum for Scheme Information Document (SID) / Key Information Memorandum (KIM) of Tata Money Market Fund and Tata Short Term Bond Fund.

1.Restriction on investment by single investor in Tata Money Market Fund and Tata Short Term Bond Fund.

Effective date: 01st November, 2018

In order to protect the interest of investors, the Trustees of Tata Mutual Fund have approved the cap on maximum subscription amount by single investor at 5% of Assets Under Management (AUM) in Tata Money Market Fund and Tata Short Term Bond Fund. Latest AUM i.e. AUM of last business day on the date of transaction as per Registrars records will be considered for the calculation of 5% restriction limit. The subscription / switch-in restriction will be applicable / monitored on daily rolling basis.

Single investor will be determined based on the unique Permanent Account Number (PAN).

This restriction on subscription will be applicable prospectively. It will not impact investors who are holding more than 5% of the units of the schemes at beginning of the effective date.

5% limit will be applicable at the time of subscription in the schemes and any increase in single investor's holding above 5% due to fall in Net Assets of Schemes will not require any rebalancing. However, Scheme shall continue comply with SEBI circulars SEBI/IMD/CIR No. 10/22701/03 dated December 12, 2003 and SEBI/IMD/CIR No.1/42529/05 dated June 14, 2005 regarding cap of 25% on maximum holding of units by single investor.

The above mentioned cap of 5% is not applicable to existing Systematic Investment Plan(SIP) registered prior to the effective date. However, such amount invested by way of SIP will be included in the investor's holding for computation of 5% limit for new subscription (i.e. other than by way of SIP registered before the effective date).

New Systematic Investment Plan (SIP) registered after the effective date in the said schemes will be subject to the restrictions of 5% of the scheme AUM.

The limit of 5% is applicable for Subscription/ Switch in received through any mode including transactions routed through Stock Exchange platform.

Subscription/Switch in amount in excess of the 5% of the Schemes AUM shall be refunded to the investor.

Illustration

a) Tata Money Market Fund:

Date	Opening Scheme AUM	Mr. 'X' Opening AUM (Investor)		Limit available for further investments	
	Rs crores	Rs crores	%	Rs crores	%
01/11/2018	500	15	3.00	10	2.00
02/11/2018	300	15	5.00	NIL	Nil
06/11/2018	275	15	5.45*	NIL	Nil

*No rebalancing required for passive breach

As per the above illustration, Mr. X can further invest maximum upto Rs.10 crores on 1st November 2018. Amount received in excess of Rs.10 crores from Mr. X will be refunded.

b) Tata Short Term Bond Fund

Date	Opening Scheme AUM	Mr. 'Y' Opening AUM (Investor)		Limit available for further investments	
	Rs crores	Rs crores	%	Rs crores	%
01/11/2018	2000	75	3.75	25	1.25
02/11/2018	1500	75	5.00	NIL	Nil
06/11/2018	1200	75	6.25*	NIL	Nil

*No rebalancing required for passive breach

As per the above illustration, Mr. Y can further invest maximum upto Rs.25 crores on 1st November 2018. Amount received in excess of Rs.25 crores from Mr. Y will be refunded.

2.Change of Exit Load for Tata Money Market Fund and Tata Short Term Bond Fund

Change in exit load shall be applicable to lump sum subscriptions & subscriptions under Systematic Investment Plan (SIP) / Systematic Transfer Plan (STP) for the above mentioned schemes for investments submitted on or after 1st November, 2018.

Schemes (Including all options / plans)	Exit Load	
	Existing	Proposed
Tata Money Market Fund	NIL	2.00% of applicable NAV if redeemed on or before expiry of 6 months from the date of allotment.
Tata Short Term Bond Fund	NIL	2.00% of applicable NAV if redeemed on or before expiry of 12 months from the date of allotment.

Revised exit load will not be applicable to SIP / STP registered prior to 1st November 2018.

Tata Money Market Fund is suitable for investors who are seeking*:
- Regular Fixed Income for Short Term.
- Investment in Money Market

Tata Short Term Bond Fund is suitable for investors who are seeking*:
- Regular Fixed Income for Short Term.
- Investment in Debt / Money Market instruments / Government Securities.



***Investors should consult their financial advisors if in doubt about whether the product is suitable for them**

Notes:
- All other terms & conditions of the SID/KIM read with other addendums if any remain unchanged till further notice.
- Tata Asset Management Ltd. (TAML) / Tata Trustee Company Ltd. (TTCL) reserve the right to alter/amend any of the provisions stated above.

Mutual Fund Investments are subject to market risks, read all scheme related documents carefully.

Corporate Identity Number: TAML - U65990-MH-1994-PLC-077090, TTCL - U65991-MH-1995-PLC-087722

VIRINCHI LIMITED

(Formerly known as Virinchi Technologies Limited)
CIN: L72200TG1990PLC011104
4th Floor, Ilyas Mohammed Khan Estate, # 8-2-672/ 5 & 6, Road No.1, Banjara hills, Hyderabad - 500034,Telangana, India
Ph: 040 - 4819 9999, Website: www.virinchi.com

Notice is hereby given pursuant to Regulation 29 read with Regulation 47 and other applicable Regulations of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 that a meeting of Board of Directors of the Company is scheduled to be held on Monday, 12th November, 2018 at the registered office of the company inter alia to consider and approve Unaudited Financial results for the half year ended on 30th September, 2018.

A Copy of said notice and the financial results shall be available on Company's website at www.virinchi.com and also on the website of the stock exchange at www.bseindia.com where the shares of the company are listed.

For **Virinchi Limited**
Sd/-
K. Ravindranath Tagore
Company Secretary
A18894

Place: Hyderabad
Date: 31.10.2018

NILE LIMITED

An ISO 9001 Company

CIN: L27029AP1984PLC004719
Regd. Office: Plot No 38 & 40, APIIC Industrial Park, Gajulamandyam Village, Renigunta Mandal,Tirupati - 517520 Andhra Pradesh
Corp.Office: Plot No.24A/A, MLA Colony, Rd. No.12, Banjara Hills, Hyderabad- 500 034, Telangana. Ph.: 040-23606641, Fax: 040-23606640
E-mail: legal@nilelimited.com; Website: www.nilelimited.com

NOTICE

Pursuant to Regulation 47 of the SEBI (LODR) Regulations, 2015, notice is hereby given that a meeting of the Board of Directors of the company will be held on Saturday, 10th November, 2018 interalia, to consider and approve the unaudited financial results of the company for the quarter ended 30th September, 2018, and consider declaration of interim dividend for the financial year 2018-19, and fix the record datefor the same.

For **NILE Limited**
Sd/-
Company Secretary

Place : Hyderabad
Date : 31.10.2018

TATA MUTUAL FUND

NOTICE CUM ADDENDUM

This notice cum addendum sets out changes to be made in the Statement of Additional Information (SAI) of Tata Mutual Fund.

Effective Date: 01st November, 2018

Mr. Pradeep Gokhale has resigned from the services of Tata Asset Management Ltd. and hence has ceased to be a key personnel from the effective date.

Notes:
- This notice cum addendum will form an integral part of the SAI.
- All other terms & conditions of the SAI read with other addendums if any remain unchanged.

Mutual Fund Investments are subject to market risks, read all scheme related documents carefully.

Corporate Identity Number: TAML - U65990-MH-1994-PLC-077090

GATI KAUSAR

Cold Chain Solutions

Regd. Office: 1-7-285, MG Road Secunderabad - 500 003
W: **www.gatikausar.com**
E: investor.services@gati.com
CIN: U74899TG1984PLC089495

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE HALF YEAR ENDED ON 30-09-2018 [REGULATION 52(8) READ WITH REGULATION 52(4), OF THE SEBI (LODR) REGULATIONS, 2015]

(All amounts are in Lakhs of ₹, except for details of EPES and ratios)

Particulars	Half Year Ended 30-09-2018	Corresponding Half Year Ended 30-09-2017
Total Income from Operations	2,243	1,954
Net Profit / Loss for the Period (before Tax, Exceptional and/or Extraordinary Items)	(1,011)	(1,099)
Net Profit / Loss for the Period before Tax (after Exceptional and/or Extraordinary Items)	(1,011)	(1,099)
Net Profit / Loss for the Period after Tax (after Exceptional and/or Extraordinary Items)	(1,011)	(1,099)
Total Comprehensive Income for the Period [Comprising Profit / Loss for the Period (after tax) and Other Comprehensive Income (after tax)]	(1,009)	(1,099)
Paid up Equity Share Capital	653	653
Reserves (excluding Revaluation Reserve)	(3,202)	(1,986)
Net Worth	(2,456)	(1,334)
Paid up Debt Capital / Outstanding Debt	5,900	5,900
Outstanding Redeemable Preference Shares	-	-
Debt Equity Ratio	(3.56)	(25.70)
Earnings Per Share (of ₹10/- each) (for continuing and discontinued operations) - In absolute ₹		
1. Basic:	(15.51)	(16.84)
2. Diluted:	(15.51)	(16.84)
Capital Redemption Reserve	-	-
Debenture Redemption Reserve	-	-
Debt Service Coverage Ratio	(2.14)	(2.84)
Interest Service Coverage Ratio	(3.64)	(3.98)

Notes: 1) The above is an extract of the detailed format of half yearly financial results filed with the Stock Exchanges under Regulation 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the half yearly financial results are available on the websites of the BSE Limited (www.bseindia.com) and the listed entity (www.gatikausar.com). **2)** For the items referred in sub-clauses (a), (b), (d) and (e) of the Regulation 52 (4) of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015, the pertinent disclosures have been made to the BSE Limited and can be accessed on the URL (www.bseindia.com). **3)** The above financial results for the half year ended on 30th September, 2018 were approved by the Board of Directors at its meeting held on 30th October, 2018. **4)** Previous year's figures have been reclassified / regrouped wherever necessary, to confirm to current period presentation.

For and on behalf of the Board of Directors of
Gati Kausar India Limited

Place: **Hyderabad**
Date: October 30, 2018

Mahendra Agarwal
Director (DIN: 00179779)

TAI INDUSTRIES LIMITED

CIN: L01222WB1983PLC059695
Regd. Office : 53-A, Mirza Ghalib Street, Kolkata - 700 016
Ph. No.: 033-4041 6666, Fax : 033-2249 7319 email: info@taiind.com
Website: www.taiind.com

EXTRACT OF STANDALONE UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30TH SEPTEMBER 2018

(₹ in lakhs)

Sl. No.	Particulars	Quarter Ended September 30, 2018	Half Year Ended September 30, 2018	Quarter Ended September 30, 2017	Year Ended March 31, 2018
1	Total Income from Operations	1,862.76	4,081.64	953.56	7,578.23
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	101.27	154.31	(46.48)	36.04
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	101.27	154.31	(46.48)	36.04
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	94.92	134.31	(47.36)	38.94
5	Total Comprehensive income for the period [Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	116.13	172.21	(27.59)	68.48
6	Equity Share Capital	600.00	600.00	600.00	600.00
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	-	-	-	610.91
8	Earnings Per Share(of ₹ 10/- each) (for continuing and discontinued operations) -				
	1. Basic (₹)	1.58	2.24	(0.79)	0.65
	2. Diluted (₹)	1.58	2.24	(0.79)	0.65

Note :

a) The above is an extract of the detailed format of Quarterly/ Half yearly Financial Results filed with BSE Limited under Regulation 33 of the SEBI (Listing and Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Half Yearly Financial Results are available on the website of the Stock Exchange,at www.bseindia.com and also on the website of the Company, at www.taiind.com.

For Tai Industries Limited
Rohan Ghosh
(Managing Director)
(DIN:-00032965)

Place : Kolkata
Date : 31st October 2018

VIVO BIO TECH LIMITED

CIN: L65993TG1987PLC007163
3rd Floor, Ilyas Mohammed Khan Estate, # 8-2-672/ 5 & 6, Road No. 1, Banjara Hills, Hyderabad - 500034, Telangana, India.
Ph. No.: 040-23313288, Website: www.vivobio.com

Notice is hereby given pursuant to Regulation 29 read with Regulation 47 and other applicable Regulations of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 that a meeting of Board of Directors of the Company is scheduled to be held on Tuesday, 13th November, 2018 at the registered office of the company inter alia to consider and approve Unaudited Financial results for the half year ended on 30th September, 2018.

A Copy of said notice and the financial results shall be available on Company's website at www.vivobio.com and also on the website of the stock exchange at www.bseindia.com where the shares of the company are listed.

For **Vivo Bio Tech Limited**
Sd/-
Ch Varun Kumar
Company Secretary
M.No. A31280

Date: 31.10.2018
Place: Hyderabad

SMART CAPITAL SERVICES LIMITED

Regd Off.: 325, IIIrd Floor, Aggarwal Plaza, Sector-14, Rohini, New Delhi-110085
Tel.: 011-45689444,
Email ID: smartcap.delhi@gmail.com,
Website: www.smartcapitalservices.in,
CIN: L74899DL1994PLC059877

NOTICE

Notice is hereby given that pursuant to Regulation 47 & 29 read with Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, meeting of the Board of Directors of the Company is scheduled to be held on Wednesday, November 14, 2018 at 04:00 P. M. at the registered office of the Company situated at 325, IIIrd Floor, Aggarwal Plaza, Sector- 14, Rohini, New Delhi-110085, inter-alia, to Consider and approve the unaudited Financial Results of the Company for the Quarter and Half Year ended September 30, 2018.

Pursuant to SEBI (Prohibition of Insider Trading) Regulations, 2015, the Trading window shall remain closed from Wednesday, November 07, 2018 to Friday, November 16, 2018 (both days Inclusive) for the Promoters, Directors, Designated Employees of the Company and all persons covered under the Regulation and it shall Re-open for trading on Saturday, November 17, 2018.

For Further details visit the website of the Stock Exchange(s), where the securities of the company are listed i.e. Metropolitan Stock Exchange of India Limited (www.msei.in) and the website of the Company www.smartcapitalservices.in.

For and behalf of the Board
Smart Capital Services Limited
Sd/-
Pawan Kumar Mittal
(Director)
DIN: 00749265

Place: New Delhi
Date: 31.10.2018

QUASAR INDIA LIMITED

Regd. Office: 305, Third Floor, Aggarwal Plaza, Sector-14, Rohini, New Delhi-110085
Email Id: quasarindia123@gmail.com,
Website: www.quasarindia.in,
Ph.: 9953118555
CIN: L67190DL1979PLC009555

NOTICE

Notice is hereby given that pursuant to Regulation 47 & 29 read with Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, a meeting of the Board of Directors of the Quasar India Limited is scheduled to be held on Tuesday, November 13, 2018 at 04:00 P.M. at the registered office of the Company situated at 305, Third Floor, Aggarwal Plaza, Sector-14, Rohini, New Delhi-110085, inter-alia, to consider and approve the unaudited Financial Results of the Company for the Quarter and Half Year ended September 30, 2018.

Further, Pursuant to SEBI (Prohibition of Insider Trading) Regulations, 2015, the Trading window shall remain closed from Tuesday, November 06, 2018 to Thursday, November 15, 2018 (both days Inclusive) for the Promoters, Directors, Designated Employees of the Company and all persons covered under the Regulation and it shall Re-open for trading on Friday, November 16, 2018.

For Further details, visit the website of the Stock Exchange where the securities of the company are listed i.e. BSE Limited www.bseindia.com and Website of the Company www.quasarindia.in

For and on behalf of the Board
Quasar India Limited
Sd/-
Harish Kumar
Director
DIN: 02591868

Place: New Delhi
Date: 31.10.2018

ADVIK LABORATORIES LIMITED

CIN- L74899HR1994PLC038300
Regd. Office: 138, Roz-Ka-Meo, Industrial Area, Sohna, Distt-Mewat (Haryana)-122103
E-mail Id: mail@advikindia.com;
Website: www.advikindia.com
Tel No.: 0124-2362471; Fax: 91-11-43571047

NOTICE OF BOARD MEETING

In pursuance to Regulation 33 read with Regulation 47 of SEBI (LODR) Regulations, 2015, Notice is hereby given that the meeting of the Board of Directors will be held on Wednesday, the 14th Day of November, 2018, at the Corporate Office of the Company at 703, Arunachal Building, 19, Barakhamba Road, Connaught Place, New Delhi-110001, inter alia, to consider, approve and adopt Unaudited Financial Results for the quarter and half year ended September 30, 2018.

The said information is also available at the Company's website at www.advikindia.com and at BSE's Website i.e. www.bseindia.com

By Order of Board
For Advik Laboratories Limited
Sd/-
Pooja Chuni
(Company Secretary)
Mem. No. A16272

Place: Haryana
Date: 01.11.2018

NATIONAL FITTINGS LIMITED

CIN : L29199TZPLC008034
Regd. Office : SF No.112, Madhapur Road, Kaniyur Village, Via Karumathampatti - 641 659, Coimbatore District. Ph.99432 93000
Email : admin@nationalfitting.com

NOTICE

Notice is hereby given pursuant to Regulation 29 read with Regulation 47 of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulation, 2015 that a meeting of the Board of Directors of the Company will be held on **Wednesday, the 14th day of November, 2018** at 11.30 A.M. at SF No.112, Madhapur Road, Kaniyur Village, Karumathampatti Via, Coimbatore - 641 659 to consider and approve the unaudited Financial Results of the Company for the Quarter ended 30.09.2018.

This intimation and further the outcome of the above meeting will be available on the website of the Company ie www.nationalfitting.com and on the BSE website www.bseindia.com

For NATIONAL FITTINGS LIMITED.,
S.Aravinthan
Company Secretary

Coimbatore
31.10.2018

ASSOCIATED ALCOHOLS & BREWERIES LTD.

(CIN: L15520WB1989PLC047211)
Regd. Office: 106-A, Shyam Bazar Street, Kolkata-700005 (W.B.)
e-mail: investorrelations@aabl.in, www.associatedalcohols.com, Ph. 0731-6662400

(₹ in Lacs)

S. No.	Particulars	Quarter Ended 30.09.2018 (Unaudited)	Quarter Ended 30.06.2018 (Unaudited)	Year Ended 31.03.2018 (Audited)
1	Total Income from Operations	7561.00	9991.39	32831.44
2	Net Profit / (Loss) for the Period (before Tax, Exceptional and / or Extraordinary Items)	762.64	1768.10	3,942.40
3	Net Profit / (Loss) for the Period before Tax, (after Exceptional and / or Extraordinary Items)	762.64	1768.10	3,942.40
4	Net Profit / (Loss) for the Period after Tax, (after Exceptional and / or Extraordinary Items)	494.83	1146.90	2518.92
5	Total Comprehensive Income for the Period [Comprising Profit / (Loss) for the Period (after Tax) and other Comprehensive Income (after Tax)]	501.25	1150.39	2599.07
6	Equity Share Capital	1807.92	1807.92	1807.92
7	Reserves (Excluding Revaluation Reserves) as shown in the Balance Sheet of Previous Year	--	--	10269.02
8	Earning Per Share (before Extraordinary Item) (of ₹ 10/- each) Basic : Diluted :	2.74 2.74	6.34 6.34	13.93 13.93

Notes:
1. The above financial results which have been prepared in accordance with Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 read with SEBI circular dated July 5, 2016, have been reviewed by Audit Committee (on 30th October 2018) and approved by the Board of Directors at their meeting held on October 31st, 2018. The above results have been subjected to Limited Review by the Statutory Auditors.
2. The financial results of the company have been prepared in accordance with the Indian Accounting Standards (IND AS) notified under the Companies (Indian Accounting Standards) Rules, 2015 as amended by the companies (Indian Accounting Standards) (Amendment) Rules, 2016.
3. In absence of any clarity in respect to levy of Value Added Tax (VAT) / Goods & Service Tax (GST) on sale of Rectified spirit (RS) & Extra Neutral Alcohol (ENA), the company continues to collect VAT and Central Sales Tax (CST) for intra-state and inter-state respectively on sale of these products w.e.f. 01st July 2017. Pending clarification, VAT collected during the period (from 01st July 2017 to 30th September 2018) on sales of RS & ENA amounting to ₹ 297.58 Lakhs (including ₹ 60.65 lakhs and ₹ 100.35 lakhs for quarter and half year ended 30th September 2018 respectively) has been withheld by the company and would be deposited upon receipt of necessary clarification. Differential liability, if any, is not presently ascertainable at this point and will be accounted for upon getting necessary clarification.
4. The distillery plant at Barwaha was under shutdown for capacity enhancement for almost 30 days in the quarter ended September 30th, 2018. The distillation capacity has been increased from 105 Kilo litres per day (KLPD) to 140 Kilo litres per day (KLPD) and is in the process of stabilization.
5. There was no exceptional item during the quarter ended 30th September, 2018.
6. As the Company's business activity falls within a significant primary business segment "Potable Alcohols", no separate segment information is disclosed.
7. The previous period figures have been regrouped, wherever necessary, to confirm to the current period figures. The full format of the Quarterly Financial Results are available on the Stock Exchange website **www.bseindia.com** and on the company's website **www.associatedalcohols.com**

For **Associated Alcohols & Breweries Ltd.**
Sd/-
Tushar Bhandari, Whole Time Director
DIN : 03583114

Place : **Indore**
Date : **31.10.2018**

MOTILAL OSWAL Mutual Fund

Motilal Oswal Asset Management Company Limited

Registered & Corporate Office : 10th Floor, Motilal Oswal Tower, Rahimtullah Sayani Road, Opposite Parel ST Depot, Prabhadevi, Mumbai - 400 025
• **Toll Free No.** : 1800 200 6626 • **Email** : mfservice@motilaloswal.com
• **CIN No.**: U67120MH2008PLC188186
• **Website:** www.motilaloswalmf.com and www.mostshares.com

Notice cum Addendum to the Statement of Additional Information of Motilal Oswal Mutual Fund

Appointment of Managing Director on the Board of Motilal Oswal Asset Management Company Limited

Notice is hereby given that Mr. Aashish P Somaiyaa, Chief Executive Officer of Motilal Oswal Asset Management Company Limited **(MOAMC)** has been appointed as the Managing Director and Key Personnel of MOAMC, Investment Manager to Motilal Oswal Mutual Fund **(MOMF)** with effect from **November 1, 2018**. Pursuant to his appointment, Mr. Aashish P Somaiyaa will be re-designated as Managing Director and Chief Executive Officer of MOAMC.

The following details pertaining to Mr. Aashish P Somaiyaa shall be a part of the section **'Details of AMC Directors'** in the Statement of Additional Information **(SAI)**:

Name and Position	Age, Educational Qualification and Past Experience
Mr. Aashish P Somaiyaa - Managing Director and Chief Executive Officer	**Age -** 42 years **Educational Qualification -** Bachelor of Engineering in Polymer Science and Masters in Management Studies in Finance from NMIMS, Mumbai **Past Experience** Mr. Somaiyaa has over 18 years of experience in business strategy and management, sales and distribution, product development and marketing of investment offerings. Prior to Motilal Oswal Asset Management Company Limited, Mr. Somaiyaa was heading retail sales and distribution at ICICI Prudential AMC. He has led new product development, product management, and communication and distribution channel delivery over a number of years.

This addendum forms an integral part of the SAI of MOMF. All other contents shall remain unchanged.

For **Motilal Oswal Asset Management Company Limited**
(Investment Manager for Motilal Oswal Mutual Fund)
Sd/-
Raamdeo Agrawal
Chairman

Place : Mumbai
Date : October 31, 2018

MUTUAL FUND INVESTMENTS ARE SUBJECT TO MARKET RISKS, READ ALL SCHEME RELATED DOCUMENTS CAREFULLY.